మాతృ మరణాలను నివారించాలి

- మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి

సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ విజయేందిర బోయి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 21: జిల్లాలో మాతృ మరణాలు నివారించేందుకు తగిన చర్యలు తీసుకోవాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి సూచించారు. శుక్రవారం కలెక్టరేట్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో మాతృ మరణాలపై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రసవ సమయంలో వివిధ కారణాలతో మరణిస్తున్న గర్భిణులకు సరైన సమయంలో మెరుగైన వైద్యం అందించి సంరక్షించాలన్నారు. వైద్య చికిత్సలో ఎటువంటి నిర్లక్ష్యముండొదని, మాతృ మరణాలపై వైద్యులు, సిబ్బందికి సరైన శిక్షణతో పాటు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. జిల్లాలో 2021-22వ సంవత్సరంలో 27, 2022-23లో 11, 2023-24లో 11 మాతృమరణాలు సంభవించాయన్నారు. గర్భిణులకు వైద్యంతోపాటు సూచనలు, సలహాలు అందిస్తూ.. పోషకాహారంపై వారికి అవగాహన కలిగించాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. ప్రసవానంతరం ప్రతి కేసును పర్యవేక్షణ చేయాలని, ఈడీడీ కేసులపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు. సీరియస్ కేసుల విషయంలో వైద్యాధికారులు అందుబాటులో ఉండాలన్నారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్, మాతృఆరోగ్య సంరక్షణ ప్రోగ్రాం అధికారి డాక్టర్ భాస్కర్ నాయక్, జిల్లా వైద్య,ఆరోగ్య అధికారి కృష్ణ, దవాఖాన సూపరింటెండెంట్ జీవన్, రాధ, రామ్మోహన్, ఏఎన్ఎంలు పాల్గొన్నారు.

హాస్టల్ వెల్ఫేర్ పరీక్షలకు ఏర్పాట్లు పూర్తి చేయాలి

తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న హాస్టల్ వెల్ఫేర్ ఆఫీసర్ గ్రేడ్-2, డివిజనల్ అకౌంట్స్ అధికారుల పరీక్షలను జిల్లాలో ప్రశాంత వాతావరణంలో పకడ్బందీగా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేయాలని మహబూబ్‌నగర్ కలెక్టర్ విజయేందిర బోయి అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో సంబంధిత అధికారులకు పరీక్ష నిర్వహణపై శిక్షణ, అవగాహన సమావేశం నిర్వహించారు. ఎలాంటి పొరపాట్లు, గందరగోళానికి తావులేకుండా ప్రశాంత వాతావరణంలో పరీక్షలు నిర్వహించాలన్నారు.

కలెక్టర్‌ను కలిసిన నాయకులు..

పాలమూరు, జూన్ 21: కలెక్టర్ విజయేందిరను శుక్రవారం జిల్లా పీఆర్టీయూటీఎస్ సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు నారాయణ్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి రఘురాంరెడ్డి, గౌరవ అధ్యక్షుడు గోపాల్‌నాయక్, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు ఎల్లయ్య, నాగేశ్వర్‌రెడ్డి, కృష్ణయ్య, పద్మావతి, సావిత్రి, మండలాల బాధ్యులు పాల్గొన్నారు.

జయశంకర్ ఆశయాలు కొనసాగిద్దాం

- మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి

పాలమూరు, జూన్ 21: జయశంకర్ సార్ ఆశయాలను కొనసాగిద్దామని మహబూబ్‌నగర్ శాసనసభ్యులు యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. శుక్రవారం ప్రొ.జయశంకర్ వర్ధంతి సందర్భంగా క్లాక్‌టవర్ వద్ద ఉన్న ఆయన విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు కోసం ఆయన తన జీవితాన్ని అంకితం చేశారని తెలిపారు. అంతకుముందు యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా పతంజలి యోగా సమితి, భారత స్వాభిమాన్ ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహించిన యోగా దినోత్సవంలో ఎమ్మెల్యే పాల్గొని యోగాసనాలు వేశారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆనంద్‌గౌడ్, సత్తూర్ చంద్రకుమార్‌గౌడ్, డీసీసీ ప్రధాన కార్యదర్శి సిరాజ్‌ఖాద్రీ, పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు లక్ష్మణ్‌యాదవ్ పాల్గొన్నారు.

పాలమూరు యూనివర్సిటీలో..

పాలమూరు, జూన్ 21: స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలోని పరిపాలన భవనంలో శుక్రవారం ప్రొ.జయశంకర్ వర్ధంతి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పీయూ ఇన్‌చార్జి రిజిస్ట్రార్ డా.మధుసూదన్‌రెడ్డి జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా.ప్రవీణ, ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్, వైస్ ప్రిన్సిపాల్ డా.కృష్ణయ్య, సూపరింటెండెంట్ రవీందర్, పీఆర్‌వో డా.రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, జూన్ 21: తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ సేవలు చిరస్మరణీయమని తాసీల్దార్ శ్రీనివాసరెడ్డి అన్నారు. జయశంకర్ వర్ధంతిని శుక్రవారం స్థానిక తాసీల్దార్ కార్యాలయంలో నిర్వహించారు. మండల విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో బాలానగర్‌లో నిర్మాణంలో ఉన్న వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ఆచార్య జయశంకర్ చిత్రపటానికి ఘనంగా నివాళులర్పించారు. విశ్వబ్రాహ్మణ సంఘం నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

మక్తల్ మండలంలో..

మక్తల్ జూన్ 21: తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ సార్ సేవలు మరువలేమని మక్తల్ మండల పార్టీ అధ్యక్షుడు మైపాల్ రెడ్డి అన్నారు. ప్రొఫెసర్ జయశంకర్ సార్ వర్ధంతిని పురస్కరించుకొని శుక్రవారం మక్తల్ మాజీ ఎమ్మెల్యే చిట్టెం నివాసంలో మక్తల్ మండల పార్టీ అధ్యక్షుడు ఆధ్వర్యంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కార్యక్రమంలో కౌన్సిలర్ మొగులప్ప, బీఆర్ఎస్ నాయకులు చిన్న హనుమంతు, జుట్ల శంకర్, అన్వర్ హుస్సేన్, రవికుమార్, మన్నన్, అశోక్ గౌడ్, అనిల్, జుట్ల సాగర్, నరసింహ తదితరులు ఉన్నారు.

బీసీసేన ఆధ్వర్యంలో..

జడ్చర్ల టౌన్, జూన్ 21 : ప్రొఫెసర్ జయశంకర్ వర్ధంతి సందర్భంగా బీసీసేన ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని బాదేపల్లి బాలుర జెడ్పీహైస్కూల్ ఆవరణలోని జయశంకర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో బీసీ సేన రాష్ట్ర అధ్యక్షుడు కృష్ణయాదవ్, నాయకులు నిరంజన్, నర్సింహులు, విజయ్‌కుమార్, ఎమ్మార్పీఎస్ నాయకులు భీంరాజ్, రఘు, గోపాల్, సంస్కారభారతి సభ్యుడు గోనెల రాధాకృష్ణ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జయశంకర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న రిజిస్ట్రార్ మధుసూదన్‌రెడ్డి

మక్తల్‌లో నివాళులర్పిస్తున్న బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు మైపాల్‌రెడ్డి తదితరులు

జడ్చర్లలో జయశంకర్ విగ్రహానికి నివాళులర్పిస్తున్న బీసీ సేన నాయకులు, ఉద్యమకారులు

జిల్లాకు మంచిపేరు తేవాలి

మహబూబ్‌నగర్ అర్బన్, జూన్ 21: క్రీడల్లో ప్రతిభ కనబర్చి జిల్లాకు మంచి పేరు తేవాలని మహబూబ్‌నగర్ ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. జిల్లా కేంద్రంలోని స్టేడియం మైదానంలో స్విమ్మింగ్‌లో శిక్షణ పొందిన విద్యార్థులకు శుక్రవారం ఆయన ప్రశంసా పత్రాలను అందజేశారు. మొదటి బహుమతి పొందిన సహస్రను అభినందించారు. జాతీయ స్థాయిలో ప్రతిభ కనబర్చేలా విద్యార్థులను తయారు చేయాలని నిర్వాహకులకు సూచించారు. కార్యక్రమంలో డీవైఎస్‌వో శ్రీనివాస్, నిర్వాహకులు స్వప్న, మతీన్ తదితరులు పాల్గొన్నారు.

మండపం నిర్మాణానికి పూజలు

మక్తల్, జూన్ 21: మక్తల్‌లోని వేణుగోపాలస్వామి ఆలయం ఆవరణలో మండప నిర్మాణం పూజా కార్యక్రమం నిర్వహించామని ఆలయ పునర్నిర్మాణ కమిటీ అధ్యక్షుడు డాక్టర్ శ్రీరామ అన్నారు. శుక్రవారం ఆయన వేణుగోపాల స్వామి ఆలయం ఆవరణలో విలేకరులతో మాట్లాడుతూ వందల ఏండ్ల కిందట నిర్మించిన వేణుగోపాల స్వామి ఆలయాన్ని పునర్నిర్మాణం చేస్తున్నామన్నారు. 75శాతం నిర్మాణం పూర్తయ్యిందని, మిగిలిన 25శాతం పనులను తొందరలోనే పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ కార్యదర్శి కావలి శ్రీహరి, సభ్యులు ఉన్నారు.

న్యాక్‌తో జేపీఎన్‌సీఈ కళాశాల అవగాహన ఒప్పందం

ఒప్పంద పత్రాన్ని అందుకుంటున్న చైర్మన్ రవికుమార్

పాలమూరు, జూన్ 21 : హైదరాబాద్‌లోని ప్రభుత్వరంగ సంస్థ నేషనల్ అకాడమీ ఆఫ్ కన్‌స్ట్రక్షన్ న్యాక్ మహబూబ్‌నగర్ జయప్రకాశ్ నారాయణ్ ఇంజినీరింగ్ కళాశాల పరస్పర అవగాహన ఒప్పందం శుక్రవారం కుదుర్చుకున్నట్లు కళాశాల చైర్మన్ రవికుమార్ తెలిపారు. ఈ సందర్భంగా కళాశాల సివిల్ ఇంజినీరింగ్ విద్యార్థులకు నిర్మాణరంగంలో మూడునెలల శిక్షణ కార్యక్రమం ఉంటుందని తెలిపారు. ఈ శిక్షణ పొందిన అనంతరం విద్యార్థులకు ఉపాధి అవకాశాలు దేశ, విదేశాల్లోని ప్రముఖ సంస్థల్లో పొందుతారని తెలిపారు. ఈ సందర్భంగా న్యాక్ డైరెక్టర్స్ డా.రాజిరెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో కళాశాల యాజమాన్యం సభ్యులు ఉన్నారు.

ఐక్యంగా ఆలయ అభివృద్ధికి కృషి చేద్దాం

మూసాపేట, జూన్ 21 : ఐక్యతతో రామలింగేశ్వరస్వామి ఆలయ అభివృద్ధికి కృషి చేద్దామని ఏకపక్షంగా తీర్మానించారు. శుక్రవారం మండల కేంద్రంలోని సంకల్పసిద్ధి అయ్యప్ప హరిహర క్షేత్రంలో మూసాపేట, సంకలమద్ది, వేముల, తుంకినీపూర్, కొమిరెడ్డిపల్లి, నిజాలాపూర్, జానంపేట, తిమ్మాపూర్, చక్రాపూర్, దాసరిపల్లి తదితర గ్రామాలకు చెందిన వివిధ పార్టీల నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, భక్తులు సమావేశం నిర్వహించారు. పలువురు దాతలు స్వచ్ఛందంగా ముందుకొచ్చి సిమెంట్, కంకర ఇస్తామని ప్రకటించారు. అనంతరం మూసాపేట తాసీల్దార్ బ్రహ్మంగౌడ్ వద్దకు వెళ్లి సీసీ రోడ్డు నిర్మాణానికి ఇసుక అనుమతి ఇవ్వాలని వినతిపత్రం అందజేశారు. అదేవిధంగా ఈ విషయమై స్థానిక నాయకులు ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు.

నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలి

మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి

నారాయణపేట, జూన్ 21: ఎన్‌టీఏ సంస్థను తక్షణమే రద్దు చేసి నీట్ పరీక్ష మళ్లీ నిర్వహించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నరహరి డిమాండ్ చేశారు. శుక్రవారం ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో పట్టణంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల నుంచి వీరసావర్కర్ చౌరస్తా వరకు విద్యార్థులతో ర్యాలీ నిర్వహించి మాట్లాడారు. కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణ, శ్రీను, అరవింద్, రాజ్‌కుమార్, పవన్‌కుమార్ పాల్గొన్నారు.

'ప్రైవేట్ విద్యాసంస్థలకు ప్రభుత్వం వత్తాసు'

జడ్చర్లటౌన్, జూన్21: ప్రైవేటు విద్యాసంస్థల్లో వసూలు చేస్తున్న అధిక ఫీజులను నియంత్రించేందుకు ఫీజు నియంత్రణ చట్టాన్ని వెంటనే అమలు చేయాలని ఏబీవీపీ జడ్చర్ల నగర కార్యదర్శి శివకుమార్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు సాయికుమార్, అజయ్, శ్రీధర్ శుక్రవారం ప్రకటనలో అధికారులను కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రైవేటు విద్యాసంస్థలకు వత్తాసు పలుకుతూ పేద,మధ్య తరగతి విద్యార్థులకు అన్యాయం చేస్తున్నదని విమర్శించారు. ఫీజు నియంత్రణ చట్టాన్ని అమలు చేయటంతోపాటు ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ చేయకపోతే ఉద్యమిస్తామని హెచ్చరించారు.

నా భారత్ పోర్టల్ శిక్షణలో పీయూ ఎన్ఎస్ఎస్ బృందం

పాలమూరు, జూన్ 21: నా భారత్ పోర్టల్ ట్రైనర్స్ శిక్షణ కార్యక్రమంలో శుక్రవారం పీయూ ఎన్ఎస్ఎస్ అధికారులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని గుంటూరులోని వివిట్ నుంచి శ్రీ రాజిరెడ్డి డైరెక్టర్ సీఎంఆర్ టెక్నికల్ క్యాంపస్ రిసోర్స్‌పర్సన్ డా.భక్తసింగ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రొఫైల్ పూర్తి చేయడం, సీవీ భవనం, ఎలో, రిపోర్టింగ్ ఈవెంట్‌ల గురించి వివరించారు.

గృహజ్యోతి పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

నవాబ్‌పేట, జూన్21: గృహజ్యోతి పథకానికి మండలంలోని లబ్ధిదారులు దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాస్ ప్రకటనలో పేర్కొన్నారు. గ్రామాల్లో పంచాయతీ కార్యదర్శులకే దరఖాస్తులు సమర్పించాలని, మండల కార్యాలయానికి రాకూడదని తెలిపారు.

సంతబజార్ వేలం రూ.2.13లక్షలు

ధన్వాడ, జూన్ 21: మండల కేంద్రంలో శుక్రవారం ఎంపీడీవో సాయిప్రకాశ్, పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్‌రావు ఆధ్వర్యంలో నిర్వహించిన సంత బజార్‌కు సంబంధించిన తైబజార్‌ను వేలంపాటలో జుట్ల గోవర్ధన్ గౌడ్ రూ.2,13,500కు చేజిక్కించుకున్నారు. ఇద్దరు మాత్రమే పోటీపడ్డారని అధికారులు తెలిపారు.

పెండింగ్ బిల్లులు మంజూరు చేయాలి

మహబూబ్‌నగర్, జూన్ 21: ఉమ్మడి జిల్లాలో ఎక్సైజ్ హెడ్‌కానిస్టేబుల్, కానిస్టేబుల్ ఉద్యోగుల పెండింగ్ బిల్లులు వెంటనే మంజూరు చేయాలని కోరుతూ మహబూబ్‌నగర్ ఉమ్మడి జిల్లా ఇన్‌చార్జి ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డికి వినతిపత్రం అందజేశారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని ఏనుగొండలోని డీసీ కార్యాలయంలో ఉమ్మడి జిల్లాలోని ఎక్సైజ్ హెచ్‌సీ, పీసీ అసోసియేషన్ అధ్యక్షుడు రమేశ్‌సింగ్ ఆధ్వర్యంలో డీ.సీ, ఎక్సైజ్ అసిస్టెంట్ కమిషనర్ శ్రీనివాస్‌రెడ్డిని కలిసి ఈ మేరకు విన్నవించారు.

పూర్వప్రాథమిక విద్యతో చిన్నారులకు మేలు

మరికల్, జూన్ 21: అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీ స్కూల్ కార్యక్రమంలో భాగంగా మూడ్రోజుల పాటు మరికల్ యువక మండలి భవనంలో శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మక్తల్ సీడీపీవో సరోజి పాల్గొని మాట్లాడారు.

పాఠశాలల్లో ఇబ్బందులు రానీయొద్దు

భూత్పూర్, జూన్ 21 : పాఠశాలల్లో ఇబ్బందులు లేకుండా తగిన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ కోరారు. శుక్రవారం మండలంలోని తాటికొండలో దళితవాడలోని ప్రాథమిక పాఠశాలలో అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. మధ్యాహ్న భోజనం బాగుందా, ఉచితంగా పుస్తకాలు, దుస్తులు అందించారా అని విద్యార్థులను అడిగారు. కొంత సేపు విద్యార్థులతో ముచ్చటించారు. అనంతరం మిషన్ భగీరథ ద్వారా సరిగా వస్తున్నాయా లేదా అని పాఠశాల చుట్టుపక్కల ఉన్న ఇండ్లవారిని అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ప్రభాకరాచారి, ఎంపీవో శ్రీదేవి, పంచాయతీ కార్యదర్శి బాలరాజు పాల్గొన్నారు.

ప్రజాపాలన దరఖాస్తులు ఆన్‌లైన్‌లో నమోదు చేయాలి..

నారాయణపేట టౌన్, జూన్ 21: ప్రజాపాలన ద్వారా వచ్చే దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేయాలని అదనపు కలెక్టర్ మయాంక్ మిట్టల్ అన్నారు. శుక్రవారం ఆయన మున్సిపల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు. దరఖాస్తులను ఎలా అప్‌లోడ్ చేస్తున్నారో పర్యవేక్షించారు. ప్రతిరోజు వచ్చిన దరఖాస్తులను వెంటనే ఆన్‌లైన్‌లో నమోదు చేయాలన్నారు. అనంతరం మున్సిపల్ కార్యాలయం ఆవరణలో కొనసాగుతున్న షీ టాయ్‌లెట్ బ్లాక్, మీటింగ్ హాల్ నిర్మాణ పనులను పరిశీలించారు. పనులను త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ సునీతకు సూచించారు.

జిల్లా స్థాయి ఎంపికలో ప్రతిభ చాటాలి

మినిస్టర్ స్కూల్ ఎంపికకు పోటీలు నిర్వహిస్తున్న దృశ్యం

మక్తల్, జూన్ 21: త్వరలో నారాయణపేట జిల్లా కేంద్రంలో జరగబోయే స్పోర్ట్స్ స్కూల్ ప్రవేశ ఎంపికలో జిల్లాస్థాయి పోటీల్లో విద్యార్థులు ప్రతిభను చాటాలని నారాయణపేట జిల్లా డీవైస్‌వో వెంకటేశ్ శెట్టి అన్నారు. నారాయణపేట జిల్లా స్పోర్ట్స్ అథారిటీ వారి ఆదేశాల మేరకు శుక్రవారం మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయుడు బి.గోపాలం సారథ్యంలో నిర్వహించిన స్పోర్ట్స్ స్కూల్ మక్తల్ నియోజకవర్గస్థాయి ఎంపికల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరై ఎంపిక కార్యక్రమం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్పోర్ట్స్ స్కూల్లో ప్రవేశం పొందేందుకు నాలుగో తరగతి చదువుతున్న విద్యార్థులను మక్తల్ నియోజకవర్గస్థాయిలో ఎంపిక కార్యక్రమం చేపట్టామని, ఈ ఎంపికలో 50 మంది విద్యార్థులు పాల్గొన్నారని, పలు అంశాల్లో పోటీలు నిర్వహించి, ప్రతిభ చాటిన విద్యార్థులను ఎంపిక చేస్తామన్నారు. జిల్లా స్థాయిలో స్పోర్ట్స్ స్కూల్ ఎంపికకు పంపుతామని తెలిపారు. నియోజకవర్గ స్థాయిలో ఎంపికైన విద్యార్థులకు ఐదు రోజులపాటు విశ్రాంత వ్యాయామ ఉపాధ్యాయులు బి.గోపాలం సారథ్యంలో మక్తల్ మినీ స్టేడియం గ్రౌండ్‌లో రోజూ ఉదయం విద్యార్థులకు క్రీడల్లో మెలకువలు నేర్పించనున్నట్లు తెలిపారు. ఉపాధ్యాయులు బి రవీందర్, బి దీప, రాజన్న, సాయినాథ్, ఆంజనేయులు, ఆనంద్, పీ ఈటీలు రమేశ్ కుమార్, అమ్రేశ్ పాల్గొన్నారు.

సంగీత కళలు నేర్పాలి

నారాయణపేట టౌన్, జూన్ 21: తల్లిదండ్రులు తమ పిల్లలకు చిన్నతనం నుండే భారతీయ సంప్రదాయ సంగీత కళలను నేర్పించాలని బీజేపీ రాష్ట్ర నాయకులు నాగూరావు నామాజీ అన్నారు. శుక్రవారం ఎస్సీ బాలు అభిమాన సంఘం ఆధ్వర్యంలో బాలకేంద్రంలో ప్రపంచ సంగీత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.

చట్టాలపై అవగాహన అవసరం

ఊట్కూర్, జూన్ 21: చట్టాలపై ప్రతి ఒక్కరూ అవగాహనతో ఉండాలని నారాయణపేట డిఫెన్స్ కౌన్సిల్ డిప్యూటీ చీఫ్ దత్తాత్రేయ అన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం మండలంలోని అమీన్‌పూర్, సామనూర్ గ్రామాల రైతులకు రైతువేదికలో రైతు చట్టాలపై న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. కార్యక్రమంలో అడ్వకేట్ సురేందర్‌గౌడ్, ఎంపీటీసీ అనిత శేఖర్‌రెడ్డి, ఏఈవో రజిత, కానిస్టేబుల్ సురేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

నిషేధిత గుట్కాల పట్టివేత

మరికల్, జూన్ 21: మండల కేంద్రంలో శుక్రవారం టాస్క్‌ఫోర్స్ పోలీసులు, మరికల్ పోలీసులు దాడులు నిర్వహించగా బాలాజీ కిరాణంలో రూ.13,650 విలువగల గుట్కాలు లభించినట్లు మరికల్ ఎస్సై మురళి తెలిపారు.రాఘవేంద్ శెట్టిపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

ప్రతి బస్సుకు ఫిట్‌నెస్ పరీక్ష చేయించాలి

నారాయణపేట టౌన్, జూన్ 21: విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రతి బస్సుకు ఫిట్‌నెస్ పరీక్ష చేయించుకోవాలని జిల్లా రవాణాశాఖ అధికారి మేఘాగాంధీ అన్నారు. శుక్రవారం పట్టణంలోని రవాణాశాఖ కార్యాలయంలో స్కూల్ యాజమాన్యాలకు, స్కూల్ బస్సు డ్రైవర్లకు రోడ్డు భద్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పాఠశాలల ప్రారంభంలో బ్యాగులు, పుస్తకాలు కొత్తగా ఎలా ఉంటాయో బస్సులను అలాగే ఉంచుకోవాలన్నారు. ఇప్పటికే జిల్లాలో ఫిట్‌నెస్ లేని కొన్ని పాఠశాలల బస్సులను సీజ్ చేసినట్లు చెప్పారు.

మాట్లాడుతున్న జిల్లా అధికారి మేఘాగాంధీ

యువతి అదృశ్యం

భూత్పూర్, జూన్ 21 : మండలంలోని తాటికొండలో యువతి అదృశ్యమైనట్లు శుక్రవారం యువతి తల్లి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసింది. గురువారం ఉదయం 11గంటలకు గ్రామంలోని పాఠశాలలో మెమో తెచ్చుకుంటానని తండ్రికి చెప్పి వెళ్లి తిరిగిరాలేదు. ఎక్కడ వెతికినా ఆచూకీ లభించకపోవడంతో ఫిర్యాదు చేసినట్లు తెలిపారు. ఈ మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై శ్రీనివాసులు తెలిపారు.

యోగాతో ఆరోగ్యం పదిలం

- ఘనంగా అంతర్జాతీయ యోగా దినోత్సవం
- పాల్గొన్న ప్రజాప్రతినిధులు, అధికారులు

జడ్చర్లలోని మినీ స్టేడియంలో యోగా చేస్తున్న జెడ్పీవైస్ చైర్మన్, పట్టణవాసులు

నారాయణపేట, జూన్ 21: యోగా, ప్రాణాయామం, ఆసనాలు వేయడం వలన శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత కలుగుతుందని నారాయణపేట ఎస్సీ యోగేశ్ గౌతమ్ అన్నారు. శుక్రవారం పట్టణంలోని పరేడ్ మైదానంలో సిబ్బందితో కలిసి యోగాసనాలు వేశారు. యోగా అనేది వయస్సుతో సంబంధం లేకుండా అందరూ చేసే ఒక సాధనమని, గుండె, శరీరం, మనస్సు ఆరోగ్యానికి యోగా ఉత్తమమైన మార్గమన్నారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ నాగేంద్రుడు, డీసీఆర్‌బీ డీఎస్పీ మహేశ్, సీఐలు రాంలాల్, శివశంకర్ తదితరులు పాల్గొన్నారు. అదేవిధంగా పట్టణంలోని సరస్వతీ శిశుమందిర్ ఉన్నత పాఠశాలలో యోగా దినోత్సవాన్ని జరుపుకొన్నారు.

పాలమూరు యూనివర్సిటీలో..

పాలమూరు, జూన్21: స్థానిక పాలమూరు విశ్వవిద్యాలయంలో శుక్రవారం ఎన్ఎస్ఎస్ సెల్ ఆధ్వర్యంలో యోగా ట్రైనర్, పీజీ ప్రిన్సిపాల్ డా.చంద్రకిరణ్ ఆసనాలు వేయించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు గాలెన్న, పీఆర్‌వో రవికుమార్, శివకుమార్‌సింగ్, ఎన్ఎస్ఎస్ వలంటీర్లు ఉన్నారు.

మక్తల్‌లో..

మక్తల్, జూన్ 21: అంతర్జాతీయ యోగా దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మక్తల్ మండలంలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలో జీహెచ్ఎం అనిల్ గౌడ్, గోపాల్ రెడ్డి విద్యార్థులతో యోగా చేయించారు. మక్తల్ ఎంపీడీవో గోవిందరావు అన్నారు. రుద్ర సముద్రంలో మిషన్ భగీరథ సర్వే కార్యక్రమం అనంతరం ఉపాధి హామీ కూలీలతో యోగా చేయించారు.

బాలానగర్ మండలంలో..

బాలానగర్, జూన్ 21: చక్కటి ఆరోగ్యానికి యోగా దోహదం చేస్తుందని డీఆర్‌డీఏ అదనపు పీడీ ముసాదాబేగం అన్నారు. అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా శుక్రవారం బాలానగర్ మండలం మోతీగణపూర్‌లో ఉపాధి కూలీలతో యోగా సాధన చేయించారు. బాలానగర్ మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శరత్‌చంద్రబాబు తదితర అధికారులు యోగా నిర్వహించారు. 30పడకల దవాఖానలో మండల వైద్యాధికారి రవితేజ, ఉద్యోగులు యోగా చేశారు.

ఊట్కూరులో..

ఊట్కూర్, జూన్ 21 : మండల కేంద్రంతోపాటు గ్రామాల్లోని విద్యాసంస్థల్లో యోగాభ్యాసం నిర్వహించారు. ఆయా పాఠశాలల్లో ఫిజికల్ టీచర్లు విద్యార్థులకు యోగా ప్రాముఖ్యతను వివరించారు.

భూత్పూర్‌లో..

భూత్పూర్, జూన్ 21 : యోగాతో రోగాలను దూరం చేసుకోవచ్చని మండల వైద్యాధికారి అబ్దుల్ రబ్బూ అన్నారు. శుక్రవారం యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో వివేకానంద పాఠశాల చిన్నారులతో కలిసి డాక్టర్ అబ్దుల్ రబ్బూ యోగాసనాలను చేశారు.

జడ్చర్లలోని మినీస్టేడియంలో..

జడ్చర్ల టౌన్, జూన్21: అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగా ఫ్లైవాక్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం జడ్చర్లలోని మినీస్టేడియంలో యోగా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జెడ్పీవైస్ చైర్మన్ యాదయ్య, తాసీల్దార్ సత్యనారాయణరెడ్డి, ఎంఈవో మంజులాదేవి పాల్గొని స్థానికులతో కలిసి యోగాసనాలు వేశారు. అనంతరం యోగా గురువులు కుమార్‌గౌడ్, సంజీవ్‌గురూజీ యోగాసనాలు వేయించారు.

కోర్టు ఆవరణలో..

కోర్టు ఆవరణలోనూ యోగా కార్యక్రమం నిర్వహించారు. బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జంగయ్య, యోగా గురువు సంజీవ్ ఆధ్వర్యంలో యోగా ఆసనాలు వే